పండుగ వాతావరణంలో నిర్వహించాలి: కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఈ నెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా ఏర్పాట్లు పండుగ వారతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సవాల ఏర్పాట్లపై నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో అన్నివిభాగాల అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ క్రీడోత్సవాల ఏర్పాట్లు పండుగను తలపించేలా చేయాలని అన్నారు. నగరంలోని 102 సచివాలయాల పరిధిలో 29 క్రీడా మైదానాల్లో క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో వంటి క్రీడలు నిర్వహిస్తారని అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో చేయాల్సిన ఏర్పాట్లు పక్కగా చేపట్టాలని అన్నారు. డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళిశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామి రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్, ఆర్.ఓ. సేతు మాధవ్, శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ మేనేజర్ సయ్యద్ పాల్గొన్నారు

గూడూరులో ప్రార్థనలు

పుత్తూరులో 'షూ' పాలిష్‌చేస్తూ..

సమ్మె శిబిరంలోనే 'క్రిస్మస్' ప్రార్థనలు

తిరుపతిలో సహపంక్తి భోజనాలు
శిబిరాల్లో ప్రార్థనలు
పుత్తూరులో 'షూ' పాలిష్ చేస్తూ..
వినూత్న తరహాలో అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి - యంత్రాంగం

క్రిస్మస్ పండుగ క్రిష్టియన్లకు వచ్చే ఏకైక పెద్ద పండుగ.. అలాంటి రోజున సైతం అంగన్‌వాడీ అక్కాచెల్లెళ్లు సమ్మె నేపథ్యంలో 14వ రోజు సోమవారం శిబిరంలోనే 'క్రిస్మస్' వేడుకలను జరుపుకున్నారు. గూడూరులో శిబిరంలో అంగన్‌వాడీలు అందరూ కలిసి 'ప్రార్థన'లు చేశారు. అనంతరం ఒంటికాలిపై నిరసన తెలియజేశారు. రెండు వారాలుగా తమ కుటుంబాల బాధ్యతలను పక్కన పెట్టి పస్తులతో దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. సమ్మె ప్రజా ఉద్యమంగా మారకముందే ప్రభుత్వం అంగన్‌వాడీ సంఘాలతో చర్చలు జరిపి న్యాయపరమైన సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. ఎపిటిఎఫ్ స్టేట్‌కౌన్సిలర్ వై.సుబ్రమణ్యంరాజు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్.సురేష్, బివి రమణయ్య, అంగన్‌వాడీ అధ్యక్షురాలు ఎ.ఇంద్రావతి, సెక్టార్ లీడర్లు లక్ష్మీ, ముని, పెంచలమ్మ, మంగమ్మ, హైమావతి పాల్గొన్నారు.

– తిరుపతి టౌన్‌లో ...క్రిస్మస్ పండుగ ప్రభుత్వ సెలవు. సంతోషంగా కుటుంబంతో చర్చిలకు వెళ్లి ప్రార్థనలు చేసుకుని ఆనందంగా గడిపే రోజు. అయినా అంగన్‌వాడీలు రోడ్లపైనే సమ్మె శిబిరంలోనే పండుగ జరుపుకున్నారు. అక్కచెల్లెమ్మలతో అందరితో కలిసి 'హిందూ ముస్లీం క్రైస్తవులు అందరూ భాయిభాయి.. మేమంతా మనుష్యులం.. కార్మికులం.. కార్మిక ఐక్యత వర్ధిల్లాలి' అంటూ సహపంక్తి భోజనాలు చేశారు. 'ప్రభూ.. ముఖ్యమంత్రి మనస్సు మార్చి అంగన్‌వాడీల జీతాలు పెంచేలా చూడు' అని నినాదాలు చేశారు. చిలిచి చిలికి గాలివాన అయ్యేలా చేసుకోకుండా సత్వరం సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కే వేణుగోపాల్, పి బుజ్జి అంగన్వాడి నగర కార్యదర్శి టి నాగరాజమ్మ, సుజిత, గోమాతమ్మ, ఎల్లమ్మ, గీత, రాజరాజేశ్వరి, అరుణ, గంగాదేవి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

– పిచ్చాటూరు ఐసిడిఎస్ ప్రాజెక్టులో 'ప్రభూ.. జగన్‌కు మంచి బుద్ధి కలిగించి.. అంగన్‌వాడీలకు న్యాయం చేయాలి' అని రాసి ఉన్న కేక్‌ను క్రిస్మస్ సందర్భంగా కట్‌చేసి పండుగ జరుపుకున్నారు.రైతుసంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏసుక్రీస్తుకు భక్తునిగా ఉన్నందున అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించేలా చూడాలని విజ్ఞప్తిచేశారు. యూనియన్ నాయకులు ఇంద్రాణి, రాజేశ్వరి మాట్లాడుతూ ఏసుప్రభువు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మనస్సులో దూరి తమ సమస్యలు పరిష్కరించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, శ్రీవాణి, భారతి, శ్రీదేవి, కల్యాణి, గ్లోరీ పాల్గొన్నారు.

– పుత్తూరు టౌన్‌లో... అంబేద్కర్ సర్కిల్ ఎదురుగా 'షూ' పాలిష్‌చేస్తూ నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి వెంకటేష్, యూనియన్ నాయకులు మునికుమారి, విజయ్‌కుమారి, ధనమ్మ, హైమావతి, మోహన్ లక్ష్మీ, లలిత, అన్నపూర్ణ పాల్గొన్నారు.

– కోటలో ఒంటికాలుపై నిల్చుని నిరసన తెలిపారు. కోట, వాకాడు, చిట్టమూరు మండలాల అంగన్‌వాడీ ఉద్యోగులు నిరసనలో పాల్గొన్నారు. మండల అధ్యక్షురాలు పద్మలీలమ్మ, సరోజినీ ఉన్నారు.

– రేణిగుంటలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాక్రిష్ణ, రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.హేమలత, సిఐటియు మండల కార్యదర్శి హరినాథ్, సిపిఎం నాయకులు ఒ.వెంకటరమణ, శివానందం, సత్యశ్రీ, ఈశ్వరమ్మలు సంఘీభావం తెలిపారు. వామపక్ష పార్టీలన్నీ 26న సమ్మెలో ప్రత్యక్షంగా మద్దతు ప్రకటిస్తాయన్నారు.

– శ్రీకాళహస్తి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు, ఐఎఫ్‌టియు, ఎఐటియుసి అనుబంధ సంఘాల అంగన్‌వాడీ నాయకులు చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారానికి 14వ రోజుకు చేరుకుంది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య సంఘీభావం ప్రకటించారు.

– నాయుడుపేటలో అంగన్‌వాడీలు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. గడియారం సెంటర్‌నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ జరిగింది. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు చాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంగన్‌వాడీలు 14 రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివకవి ముకుంద, అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యదర్శి శ్యామలమ్మ, ఐద్వా నాయకులు చంద్రకళ, మేరి, రత్నమ్మ పాల్గొన్నారు.

ఆటాడుకుందాం... 'రా'

నేటినుంచి 'ఆడుదాం ఆంధ్రా' / జిల్లా వ్యాప్తంగా లక్షా68వేల దరఖాస్తులు



నిత్యం ఉరుకుల పరుగుల జీవనం... పని ఒత్తిడి.... వెరసి అల్పాహారం తినడానికి సమయం కరువు.. రాత్రికి అలసి సొలసి వచ్చి సేదతీరడం.. ఇది నేటి ఆధునిక జీవనం. ఫలితంగా కరువైన మానసికోల్లాసం.. శారీరక దధత్వలేమి... అనారోగ్య సమస్యలు... ఊబకాయం.. ఇది నేటి దుస్థితి. ఈ సమస్యలకు చెక్ బెడుతూ గ్రామీణ ప్రజానీకానికి... మానసిక ఉల్లాసం... క్రీడాసక్తి కల్పన, నైపుణ్యం వెలికితీతకు రాష్ట్ర ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలకు శ్రీకారం చుట్టింది. ఈనెల 26వ తేదీ మంగళవారం నుండి ఫిబ్రవరి 10వ తేదీ వరకు గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈ పోటీలను నిర్వహించనుంది. ప్రజాశక్తి - తిరుపతి సిటి

గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుంది. ప్రతిభ గల క్రీడాకారులను వెలుగులోకి తీయడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు అంబటి రాయుడు, కరణం మల్లీశ్వరి, పీవీ సింధు, డి.హారిక, శ్రీకాంత్, వి.జ్యోతి, సురేఖ తదితరులను అంబాసిడర్లుగా ప్రకటించింది. పోటీలకు వచ్చే క్రీడాకారులకు మంచి భోజనంతో సహా ఇతర సదుపాయాలు కల్పించేందుకు అధికారులు ఇప్పటికే చర్యలు చేపట్టారు. క్రికెట్, బ్యాట్మెంటన్, వాలీబాల్, కబాడీ, కోకే తేడా పోటీలతో పాటు పోటీలో లేని యోగ, టెన్నికాయిట్, మార్టిన్ పోటీలు నిర్వహణకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. జిల్లావ్యాప్తంగా ఆయా సచివాలయ పరిధిలో పోటీలు నిర్వహిణకు ఏర్పాట్లు సిద్ధం చేసింది ప్రభుత్వం నుంచి మంజూరైన క్రీడా కిట్లను ఆయా సచివాలయాలకు సరఫరా చేసే కసరత్తు ఇప్పటికే పూర్తి చేసింది.

విజేతలకు నగదు ప్రోత్సాహక బహుమతులు

ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీల్లో పాల్గొని గెలుపొందిన విజేతలకు ప్రోత్సాహక బహుమతులను అందించేందుకు చర్యలు చేపట్టారు. నియోజవర్గ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు వరుసగా 35,000, 15,000, 5,000 రూపాయలు చొప్పున, జిల్లాస్థాయిలో ప్రథమ ద్వితీయ తతీయ విజేతలకు 60,000, 30,000, 10,000, రాష్ట్రస్థాయిలో ప్రథమ ద్వితీయ తతీయ విజేతలకు ఐదు లక్షలు, మూడు లక్షలు, రెండు లక్షలు మేరకు నగదు బహుమతిని అందజేయనున్నారు.

జిల్లా వ్యాప్తంగా లక్షా68వేల దరఖాస్తులు

తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 1,68,412 మంది ఆసక్తి గల క్రీడాకారులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 89,055 మంది పురుషులు, 63,900 మంది మహిళలు ఉన్నారు. మొదటగా వార్డు గ్రామస్థాయిలో, అనంతరం మండల స్థాయిలో, తరవాత నియోజకవర్గ స్థాయిలో, ఆపై జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో ఈ పోటీలు నిర్వహణ జరగనుంది.

పకడ్బందీగా ఏర్పాట్లు : కె.వెంకటరమణారెడ్డి,కలెక్టర్

జిల్లాలో ఈనెల 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర పోటీలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశాం. ప్రభుత్వం సరఫరా చేసిన క్రీడా సామాగ్రిని అన్ని సచివాలయాలకు అందించాం. క్రీడల నిర్వహణకు ప్రతి గ్రామం, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో క్రీడా మైదాలను సిద్ధం చేసాం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం విజయవంతం చేసేందుకు చర్యలు చేపట్టాం.

పోటీలకు సర్వం సిద్ధం : సయ్యద్ సాహెబ్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి

'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలు ఈనెల 26వ తేదీ నుంచి నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లూ చేసాం.కలెక్టర్ సూచన మేరకు పలు శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు సిద్ధం చేశాం. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర పోటీలు నిర్వహించడం గొప్ప విషయం. ఈ పోటీలపై క్రీడాకారులతో పాటు అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పాకాలలో మనుధర్మశాస్త్రం దహనం

ప్రజాశక్తి - పాకాల

భారత రాజ్యాంగ అమలు కొరకై ప్రతి ఒక్కరూ కషి చేయాలని స్థానిక అంబేద్కర్ భవన అధ్యక్షులు గుండ్లపల్లి ఆంజనేయులు అన్నారు. స్థానిక అంబేద్కర్ భవన్ ఆధ్వర్యంలో సోమవారం మనుధర్మశాస్త్ర దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకాల అంబేద్కర్ భవన్ ఆధ్వర్యంలో మను ధర్మ దహన సభ జరిగిందనానరు. అసమానతలకు, అన్యాయానికి, అంటరానితనానికి, వివక్షకు ప్రతిరూపమైన మను ధర్మ శాస్త్రాన్ని ఆనాడు బాబాసాహెబ్ అంబేద్కర్ 1927 డిసెంబర్ 25న కాల్చి వేయడం జరిగిందన్నారు. అంబేద్కర్ వారసులుగా మనం నేడు మను స్మతికి వ్యతిరేకంగా నడుచుకోవాలని, భారత రాజ్యాంగాన్ని ఆమోదించి వాటిని అమలుకైకషి చేయాలని అన్నారు. కార్యదర్శి డి.యర్ గణేష్ మాట్లాడుతూ మనుస్మతిలోనే మన జీవితం మొత్తం నిండి ఉన్నదని నమ్మడం వల్ల మనం నష్టపోతున్నామని అలాంటివి విడనాడాలని అన్నారు. బౌద్ధమే మనలో జ్ఞానం, దయ, ప్రేమ, జాలి, కరుణ ఉన్నాయని అలాంటి వాటిని మన జీవన ధర్మంగా నమ్మాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మొగులయ్య, కార్యవర్గ సభ్యులు శ్రీ బాబ్జి, ఎం ప్రభు, శ్రీరాములు, శివగారు నాగరాజా, రమణ, రామచంద్ర, బాలసుబ్రమణ్యం, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మనుధర్మశాస్త్రం దహనం చేస్తూ...

నేటినుంచి మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ సిఐటియు అనుబంధ సంఘం రాష్ట్రవ్యాప్తంగా 26వ తేదీ మంగళవారం నుండి చేపట్టనున్న నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్ పిలుపునిచ్చారు. తిరుపతి సిఐటియు కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమ్మెపై అనేకమార్లు ఇప్పటికే ఆందోళన చేసినా, అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. కరోనా సమయంలో పారిశుధ్య కార్మికుల పనిని ప్రశంసించారని, మీరే దేవుళ్లని చెప్పడం తప్ప వారి సమస్యలను మాత్రం పరిష్కరించలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 70 మంది కరోనా బారిన పడి చనిపోతే వారి కుటుంబాలకు ఎటువంటి ఆర్థిక సాయం చేయలేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పుప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ విరమణ పొందిన తర్వాత పెన్షన్ గ్యారెంటీ చేయాలని, కొన్ని విభాగాల వారికి సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేస్తానన్న వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్‌చేశారు. ఒక్కరోజు పారిశుధ్య కార్మికులు విధుల్లోకి రాకపోతేనే చెత్త పేరుకుపోతుందని, వీధిలైట్లు వెలగవని, దోమలకు ఫాగింగ్‌చేసే దిక్కు ఉండదని, రాష్ట్రం మొత్తం స్తంభించిపోతుందన్నారు. మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తే రాష్ట్రవ్యాప్తంగా జనం రోగాల బారిన పడతారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సిఐటియు నేతలు బుజ్జి, బాలాజీ, పి, మునిరాజా, జయంతి, రవి తదితరులు పాల్గొన్నారు.

విలువలను భావితరాలకు అందించాలి

'ఆటా' ముగింపు సంబరాల్లో డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తెలుగు సంస్కతి సంప్రదాయ విలువలను భావితరాల వారికి అందించేందుకు నేటి యువత కషి చేయాలని డిప్యూటీ సిఎం నారాయణస్వామి పేర్కొన్నారు. అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) సాంస్కతిక సంబరాలు ముగింపు కార్యక్రమం మాహతి ఆడిటోరియంలో సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీటీడీ ఈవో ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, టిటిడి విద్యాశాఖ అధికారి భాస్కర్ రెడ్డి, ఐఎంఏ ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీహరి, ఆటా అసోసియేషన్ నాయకులు పాల్గొని అన్నమాచార్య సంకీర్తనల పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. తెలుగు సంస్కతి సాంప్రదాయాల పరిరక్షణకు 30 ఏళ్లుగా కషి చేస్తున్నామని ఆటా అధ్యక్షురాలు మధు బొమ్మినేని పేర్కొన్నారు. అమెరికాలోని తెలుగువారికి మన సంస్కతి సాంప్రదాయాలు తెలియజేస్తూ యువతను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. ఓబిలి హెూమ్స్ అధినేత ఓబుల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఆటా సేవా కార్యక్రమాలను కొనియాడారు. టిటిడి ఇఓ ధర్మారెడ్డి మాట్లాడుతూ సాంస్కతిక సేవా కార్యక్రమాలు చేస్తూ మాతభూమిని మరచిపోకుండా ఉండడం అభినందనీయమన్నారు. టిటిడి డిఇఓ భాస్కరరెడ్డి మాట్లాడుతూ విదేశాల్లో చదువుకుంటున్న తెలుగు విద్యార్థులకు ఆటా నాయకులు తగు సలహాలు ఇచ్చి తోడ్పాటు అందించాలన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నేటి శాస్త్ర సాంకేతికయుగంలో సైతం మన సంస్కతి సంప్రదాయాలను పరిరక్షిస్తూ యువతను భాగస్వామ్యం చేస్తూ ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ఆట అసోసియేషన్‌ను అభినందించారు. అనంతరం అన్నమయ్య సంకీర్తనల పోటీల్లో విజేతలకు శాలువాలు కప్పి బహుమతులు అందజేశారు. ఆటా ఎలక్ట్ ప్రెసిడెంట్ జయంత్ చల్లా, అధ్యక్షురాలు మధు బొమ్మినేని, కోశాధికారి సతీష్‌రెడ్డి, పూర్వ అధ్యక్షుడు పరమేష్ భీమ్‌రెడ్డి, ట్రస్టీ కాశీ కొత్త పాల్గొన్నారు.

తిరుపతి నుంచి 'పసుపులేటి' పోటీ..?

గెలిచి 'పవన్'కు బహుమతిగా ఇద్దాం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

'తిరుపతిలో అభ్యర్థి ఎవరైనా గెలిచి అధినేతకు బహుమతిగా ఇద్దాం' అని ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. ఓ ప్రైవేట్ హోటల్లో తిరుపతి నియోజకవర్గ సమీక్షా సమావేశం సోమవారం జరిగింది. తిరుపతిలో జనసేన-టిడిపి అభ్యర్థిని గెలిపించాలని ఏకవాక్య తీర్మానం చేశారు. అనంతరం డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం కావాలని కోరారు. డివిజన్ ఇన్ చార్జ్ లతో పాటు బూత్ కమిటీలు ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. క్షేత్ర స్థాయిలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలన్నారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఆలోచనలను, జనసేన సిద్ధాంతాలను గడపగడపకూ తీసుకెళ్లాలన్నారు. టిడిపి నాయకులు, కేడర్ తో సఖ్యతగా ఉండాలని సూచించారు. ఎన్నికలకు సమయం చాలా తక్కువగా ఉన్నందువల్ల ప్రతి జనసేన కార్యకర్త... ఒక సైనికుడిగా పనిచేయాలన్నారు. బూత్ లలో ఓటర్ల వివరాలను గుర్తించి వారికి పార్టీ సిద్ధాంతాలను వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఇంచార్జి కిరణ్ రాయల్, నగర అధ్యక్షులు రాజారెడ్డి పాల్గొన్నారు. తిరుపతి నుంచి పసుపులేటి హరిప్రసాద్ పోటీ చేస్తారని సూచన ప్రాయంగా అధినేత పవన్‌కల్యాణ్ ప్రకటించిన నేపథ్యంలోనే ఈ సమీక్షా సమావేశం జరిగినట్లు తెలుస్తోంది.

తిరుపతి నియోజకవర్గస్థాయి సమావేశంలో పసుపులేటి..

28న విఆర్‌ఎల నిరసన దీక్ష

ప్రజాశక్తి - గూడూరు టౌన్

ఈనెల 28వ తేదీన వి.ఆర్.ఏ.ల సమస్యల పరిష్కారానికై కలెక్టరేట్ వద్ద చేపట్టనున్న నిరసన దీక్షను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కొల్లపూడి సుబ్బయ్య పిలుపునిచ్చారు. పేరుకు పార్ట్‌టైం ఉద్యోగులమని, కానీ రేయింబవళ్లు తేడా లేకుండా పనిచేస్తున్నామన్నారు. 2017, మార్చి 24న ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్మోహన్‌రెడ్డి విజయవాడలోని అలంకార సెంటర్లో విఆర్‌ఎల దీక్షా శిబిరానికి వచ్చి తాము అధికారంలోకి రాగానే విఆర్‌ఎల సమస్యలు తక్షణం పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లయినా ఏ ఒక్క సమస్యా పరిష్కరించలేదన్నారు. విఆర్‌ఎలకు పేస్కేల్ వర్తింపజేయాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, రపభుత్వం ప్రకటించిన 500 రూపాయలను 2018, జూన్ నుంచి వేతనంతో కూడిన డిఏగా తక్షణం కొనసాగించాలని డిమాండ్‌చేశారు. రికవరీ చేసిన అమౌంట్‌ను విఆర్‌ఎల ఖాతాలకు జమ చేయాలని, నామినీలుగా పనిచేస్తున్న వారిని విఆర్‌ఎలుగా రెగ్యులర్‌చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, సర్వీసు రూల్స్‌కు వ్యతిరేకంగా డ్యూటీలు చేయించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఎల గౌరవాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, జిల్లా అధ్యక్షులు గోవిందస్వామి పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగరత్నం, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కపా సాగర్, కె.సురేష్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, భారాస ఎంపీ కవిత మలోత్ లు స్వామివారి సేవలో పాల్గొని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం గర్భాలయంలో స్వామివారిని దర్శించుకొని మొక్కు లు చెల్లించారు.దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

జీతం చాకిరీ పెంచేను...!

గుడ్డిలో మెల్లగా వలంటీర్లకు ఊరట

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

కొత్త ఏడాదిలో గ్రామ, వార్డు వలంటీర్లకు ప్రభుత్వం తీపి కబురు తెలిపింది. దీంతో పాటు అదనపు బాధ్యతలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. వలంటీర్ల జీతాలను రూ.750 పెంచుతూ నిర్ణయం తీసుకుంటూ.. ఇంటింటికీ బియ్యం పంపిణీ ప్రక్రియ పర్యవేక్షణ వారికి అప్పగించింది. అయితే గతంలోలాగ ఇంటింటికీ కాకుండా గ్రామాల్లో ఒకటి కంటే ఎక్కువ పాయింట్లు ఏర్పాటు చేసి ఆయా పాయింట్లలో గ్రామాల్లోనే పాయింట్ల వారీగా సరకులు అందజేయాలని తాజాగా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రక్రియను జనవరి నుంచి ప్రారంభించాలని పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారులను ఆదేశించింది.

రూ.1.45 కోట్ల అదనపు భారం పడమంది

ముందొక మాట.. తరువాత ఇంకో మాట...ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2888చౌక దుకా ణాలు ఉన్నాయి. 11 లక్షల మందికి పైగా కార్డుదారులు ఉన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటికే రేషన్ పంపిణీ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే హామీని అమలుచేస్తూ ఇందులో భాగంగా మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ (ఎండీయూ) వాహనాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఒక్కో వాహనానికి నెలకు రూ.21వేలు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి సరకులు పంపిణీ చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా ఎక్కడా ఆ పరిస్థితి కానరావడం లేదు. 30-40 శాతం ఎండియూ వాహనాలు కదలకపోయినా పట్టించుకునే వారే కరవయ్యారు.

ప్రతి నెలా లక్షన్నర మందికి కోత

ఇళ్ల ముందరకు రావాల్సిన బియ్యం బండ్లు వీధి చివరకూ రావడం లేదు.. ఒకటి రెండు గంటలు మాత్రమే అలావచ్చి.. ఇలా వెళ్లిపోతాయి... రేషన్ బండి వచ్చే సమయం ముందుగా తెలియడం లేదు. దీంతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రతి నెలా లక్షన్నర మంది రేషన్ సరకులకు దూరం అవుతున్నారు. వీరి సంఖ్య ఏటా 18 లక్షల వరకు ఉంటోంది.

జనవరి నుంచి కొత్త విధానం

కొత్తవిధానంలో భాగంగా ప్రతిగ్రామంలో 10-15 మంది కార్డుదారులకు కలిపి ఒక పాయింట్ నిర్దేశించనున్నారు. ఇలా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు పాయింట్లు ఏర్పాటు చేస్తారు. ఎండీయూ వాహనం గ్రామంలోకి వెళ్లిన తర్వాత అధికారులు సూచించిన ప్రాంతానికి వెళ్లి అక్కడి కార్డుదారులకు సరకులు అందజేయాలి. దీనిని పర్యవేక్షించే బాధ్యత వాలంటీర్లకు అప్పగించారు. పౌరసరఫరాలశాఖకు చెందిన యాప్‌ను వారి చరవాణుల్లో నిక్షిప్తం చేసుకుని ఎప్పటికప్పుడు పంపిణీ వివరాలు అందులో పొందుపరిచేలా ప్రణాళిక సిద్ధం చేశారు. వచ్చే ఏడాది జనవరి నుంచి అధికారులు గుర్తించిన ప్రదేశాల్లో (పాయింట్లు) ఎండియూ వాహనాల ద్వారా వాలంటీర్ల పర్యవేక్షణలో రేషన్ సరకులు కార్డుదారులకు అందించేందుకు రంగం సిద్ధమైంది. దీనికిగాను వాలంటీర్లకు నెలకు రూ.751 వేతనం కింద చెల్లించాలని ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు సమాచారం.

అవార్డులు అందుకుంటున్న విజయ ఇంగ్లీష్ మీడియం హైస్కూలు ఉపాధ్యాయులు

'విజయ' హైస్కూలుకు నేషనల్ అవార్డులు

ప్రజాశక్తి-పాకాల: మండలంలోని దామలచెరువు విజయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ టిపిఎల్ ఎడ్యుకేషన్ అండ్ బిజినెస్ మీట్ 2023లో నేషనల్ అవార్డులు సాధించిందని పాఠశాల కరస్పాండెంట్ మల్లారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఢిల్లీలో ఆదివారం జరిగిన టిపిఎల్ ఎడ్యుకేషన్ అండ్ బిజినెస్ మీట్ 2023 లో విజయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏకంగా 3 అవార్డులు అందుకున్నారు. దీనిలో గ్రోతలుగా స్కూల్ కరస్పాండెంట్ బి మల్లారెడ్డి, ఉత్తమ స్కూలు అవార్డును, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి రెడ్డి, ఉత్తమ ప్రిన్సిపల్‌గా అవార్డ్, ఉత్తమ టీచర్ గా అవార్డ్ లను అందుకున్నారని తెలిపారు. ఈ అవార్డులను ఫస్ట్ ఇంటర్ నేషనల్ స్కిన్ రేడియోలజిస్ట్ డాక్టర్ అమరేంద్ర సింగ్ చేతుల మీదుగా అందుకున్నారని తెలిపారు.

ఆలయంలో అన్నదానం

మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి రూరల్ మండలం అవిలాల గ్రామ పంచాయతీ అంబేద్కర్ కాలనీలోని ఓం శక్తి అమ్మ వారికి స్థానికులు మాలా ధారణ చేసి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్ములమ్మ ఆధ్వర్యం లో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అములమ్మ మాట్లాడుతూ ఓం శక్తి ఆలయ సందర్శనానికి ఉచితంగా అంబేద్కర్ కాలనీ నుండి ప్రత్యేకంగా బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఓంశక్తి గురు అధ్యక్షులు టి.గంగాధరం స్వామి, కమిటీ మెంబర్లు గోవిందమ్మ, శుభ రత్నమ్మ,, జయమ్మ, విజయమ్మ, కీర్తి, రాణమ్మ భక్తులు పాల్గొన్నారు.

రోగులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న ఆస్పత్రి అడిషనల్ డైరెక్టర్ ప్రవీణ్

కుష్టు రోగులకు వస్త్రాలు పంపిణీ

ప్రజాశక్తి -ఏర్పేడు : క్రిస్మస్ సంబరాల్లో భాగంగా ఏర్పేడు లోని డేవిడ్ రీస్ ఆసుపత్రిలో ఆ ఆస్పత్రి అడిషనల్ డైరెక్టర్, ట్రస్టు సెక్రట రీ డాక్టర్ వై ప్రవీణ్ కుష్టు రోగు లకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ కొత్తగా నిర్మించిన ఓపి భవనం వార్డులో అన్ని జబ్బులకు వైద్య సదుపాయాలు అందిస్తు న్నామన్నారు. ఈ ఆసుపత్రిలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటారని ఈ సౌకర్యాన్ని చుట్టుపక్కల ప్రాంతాల, గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ ఆసుపత్రిలో ఉచిత అంబులెన్స్ 24 గంటలు సిద్ధంగా ఉంటుందని ఈ అవకాశాన్ని చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. దాదాపు 50 సంవత్సరాల నుంచి అనేక మంది పేద ప్రజలకు సేవలు అందించిన ఆసుపత్రిలో సేవలు అందించడం అదృష్టం అన్నారు.

రోడ్డుకు అడ్డంగా డివైడర్లు ఏర్పాటు చేస్తున్న సిఐ

ఏర్పేడులో ట్రాఫిక్ సమస్యలకు అడ్డుకట్ట

ప్రజాశక్తి -ఏర్పేడు : ఏర్పేడు వద్ద సీతారాంపేట నుండి మేర్లపాక వరకు నేషనల్ హైవే బ్రిడ్జ్ కన్స్ట్రక్షన్ వల్ల నిత్యం భారీగా ట్రాఫిక్ అంతరాయంఏర్పడుతోంది. శ్రీకాళహ స్తి శాసనసభ్యులు బియ్యపు మోహన్ రెడ్డి మెగా హైవే కన్‌స్ట్రక్షన్ వారితో మాట్లాడి సీతారాంపేట అండర్ బ్రిడ్జి నుండి మేర్లపాక హెచ్‌పి గ్యాస్ కంపెనీ వరకు మధ్యలో తాత్కాలిక డివైడర్లను ఏర్పేడు సీఐ శ్రీహరి సమక్షంలో ఏర్పాటు చేశారు. ప్రతి వాహనదారుడు బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే వరకు సరైన మార్గంలో ప్రయాణించాలని సూచించారు.

ఆర్థిక సాయం అందిస్తున్న నాయకులు

నేటి నుండి 'ఆడుదాం ఆంధ్ర' క్రీడలు ప్రారంభం

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన 'ఆడుదాం ఆంధ్ర' క్రీడలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయని వైసీపీ మండల కన్వీనర్ కాల్తి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి సోమవారం తెలిపారు. యువతి, యువకులు ఉత్సాహంగా క్రీడా పోటీలలో పాల్గొని వారికి ఏ ఆటలలో నైపుణ్యం ఉందో , క్రికెట్, వాలీబాల్, కోకో, కబడ్డీ, ఆటలలో రాణించాలన్నారు. ఈ క్రీడల పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులు సాధించుకోవచ్చని తెలిపారు. ఇందులో భాగంగా మండలంలోని పారువోలు గ్రామ సచివాలయ పరిధిలో ఎంపీటిసి పుల్లూరు శ్రీదేవి ఆటల మైదానాన్ని జేసిబితో శుభ్రం చేయించారు. అందరూ ఆటలు పోటీల ద్వారా శరీర దారుఢ్యం, ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.

రూ.8 కోట్లతో రామాపురం రహదారికి మహర్దశ

రోడ్డు పనులకు భూమి పూజ చేసిన తుడా చైర్మన్

రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

ప్రజాశక్తి -రామచంద్రాపురం: చంద్రగిరి నియోజకవర్గంలోని తిరుపతి రాయలచెరువు రోడ్డుకు తుడా, రోడ్లు భవనాల శాఖల ఆధ్వర్యంలో రూ.8 కోట్ల రూపాయలతో గంగిరెడ్డిపల్లి వరకు డివైడర్తో కూడిన డబుల్ రోడ్డు ఏర్పాటుకు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సోమవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. తుడా నిధులు రూ.4కోట్లు, రోడ్డు భవనాల శాఖ నిధులు రూ.4 కోట్లతో (వేదాంతపురం) బైపాస్ రోడ్డు నుండి గంగిరెడ్డిపల్లి వరకు విద్యుత్ దీపాలు, పచ్చని చెట్లతో సర్వాంగ సుందరంగా డబుల్ రోడ్డు ఏర్పాటు చేయనున్నట్లు మోహిత్ రెడ్డి తెలిపారు. దీంతో తిరుపతి రూరల్ ఆర్ సి పురం మండలాలకు చెందిన ప్రజలకు గుంతల రహదారి సమస్య పరిష్కారమవుతుందని పలువురు ఆనంద వ్యక్తం చేశారు. ఈ డబుల్ రోడ్డు ను రాయల చెరువు వరకు ఏర్పాటు చేస్తే రాయల చెరువుకు వచ్చే పర్యాటకులకు అనువుగా ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ భూమి పూజ కార్యక్రమం లో తుడా, ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ అధికారులు జడ్పిటిసి ఢిల్లీ రాణి, మాజీ ఎంపీపీ అత్తూరు దామోదర్ రెడ్డి, వైసీపీ నాయకులు మూలం చంద్రమోహన్ రెడ్డి, వాసు నాయుడు, మున్నెలి ప్రదీప్ రెడ్డి తిరుపతి రూరల్ వైస్ ఎంపీపీ మాధవరెడ్డి, భాను కుమార్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

కానిస్టేబుల్ నుంచి ఎస్ఐగా ఉద్యోగోన్నతి

ఎం పూర్ణ చంద్రిక

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: స్థానిక దండారు వాండ్లపల్లికి చెందిన ఎం పూర్ణ చంద్రిక కాని స్టేబుల్ గా పని చేస్తూ ఇటీవల జరిగిన ఎస్ఐ పరీక్షల్లో నెగ్గి ఎస్ఐగా ఉద్యోగోన్నతి సాధించారు. ఎం.ధనలక్ష్మి చిరంజీవి తల్లిదండ్రులకు జన్మించిన మొదటి కుమార్తె ఎం పూర్ణ చంద్రిక, 2023 ఎస్ఐ పరీక్షలలో 218 మార్కులతో ఓపెన్ కేటగిరిలో ఎంపికయ్యారు. తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎం పూర్ణ చంద్రిక 2014 బ్యాచ్ కి చెందినవారు. మూడు సంవత్సరాల వయసున్నప్పుడే తల్లి మృతి చెందడంతో పెదనాన్న ప్రసాద్ ,పెద్దమ్మ సుబ్బమ్మ చేరదీసి చదివించారు. ఇంటర్ విద్యాభ్యాసం పూర్తికాగానే రమేష్‌తో వివాహమైంది. వీరికి ఒక అమ్మాయి ఇందుప్రియ , అబ్బాయి హర్షవర్ధన్ ఉన్నారు. అబ్బాయి తొమ్మిదవ తరగతి, అమ్మాయి ఆరవ తరగతి చదువుతున్నారు. భర్త రమేశ్, అత్త సరోజమ్మ ప్రోత్సాహంతో చదువు కొనసాగిస్తూ జీవితం సాగిస్తోంది. మహిళా పోలీసుగా విధులు నిర్వహిస్తూ సెలవు పై సంవత్స రం పాటు కాకినాడ లోని శ్యామ్ ఇనిస్టిట్యూట్‌లో కోచింగ్ తీసుకున్నారు. ఎస్ఐగా ఎంపిక కావడంతో పలువురు అభినందించారు.

వైయస్ఆర్ యువజన విభాగం క్యాలెండర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి - క్యాంపస్ : వైయస్ఆర్ యువజన విభాగం చిత్తూరు జిల్లా అధ్యక్షులు హేమంత్ రెడ్డి రూపొందించిన నూతన సంవత్సరం 2024 క్యాలెండర్లను రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి తిరుపతిలోని తమ స్వగృహంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మరో సారి ముఖ్యమంత్రి చేయటమే లక్ష్యంగా యువజన విభాగం పనిచేయాలని పిలునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని సూచించారు. రాష్ట్రంలోని యువతలో ప్రతిభను వెలికితీసి, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర'ను చేపట్టిందన్నారు. గ్రామ స్థాయి నుండి జరిగే ఈ పోటీలలో యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా యువజన విభాగం నాయకులకు, జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక యువతకు అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారని, జగనన్న పాలనలో అన్ని వర్గాల వారు సంతోషంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని యువత జగన్ మోహన్ రెడ్డి వెంటే నడుస్తామన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి లక్షా నలభై వేలమందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత జగన్ కే దక్కిందన్నారు. దేశంలోని ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని విధంగా అన్ని వర్గాల ప్రజలకి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. వైసిపిని మరో సారి అధికారంలోకి తీసుకురావటానికి యువజన విభాగం మరింత కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీధర్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు హేమంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి జంపాల రాజేష్,ముని కుమార్, శివకృష్ణ యాదవ్,అనిల్, రాధాకృష్ణ, లవ కుమార్, వినోద్, నిఖిల్, సందీప్ పాల్గొన్నారు.

వైఎస్ఆర్ యువజన విభాగం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

లిడ్ క్యాప్ భూముల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

- ఇప్పటికైనా అధికారులు స్పందించాలి
- భూ పరిరక్షణ కమిటీ డిమాండు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రేణిగుంట మండల పరిధిలోని లిడ్ క్యాప్ భూముల్లో అక్రమ నిర్మాణాలను లిడ్ క్యాప్ భూముల పరిరక్షణ కమిటీ నేతలు, దళిత సంఘాల నాయకులు కలిసి కూల్చి వేశారు. దళితుల కోసం కేటాయించిన భూమిలో కబ్జాదారులు అక్రమ నిర్మాణాలు చేపట్టారన్న సమాచారంతో సోమవారం అక్కడికి చేరుకున్న పిసిసి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు, రూరల్ తహశీల్దారు సుబ్రహ్మణ్యంకు సమాచారం అందించారు. తహశీల్దారు ఆదేశాలతో వీఆర్వో సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా లిడ్ క్యాప్ భూముల పరిరక్షణ కమిటీ చైర్మన్ పి సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతోకాలంగా భూ కబ్జాదారులు ఈ భూమిపై కన్నేశారని, వరుస సెలవులు కావడంతో అక్రమ నిర్మాణాలు చేపట్టారన్నారు. లీడ్ క్యాప్ భూముల పరిరక్షణకు చుట్టూ కంచె నిర్మాణం చేపట్టాలని అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. చిట్టిబాబు మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యంతో ఆక్రమణ దారులు తరచూ భూ కబ్జాకు యత్నిస్తున్నారన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి దళితులకు కేటాయించిన లీడ్ క్యాప్ భూముల పరిరక్షణకు కంచె నిర్మాణం చేపట్టాలని అధికారులను డిమాండు చేశారు. మాదిగ మహాజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్, బాబు జగ్జీవన్ రామ్ భవన్ కమిటీ ఉపాధ్యక్షుడు మాసారపు గోపి, కాటయ్య, గంగాధరం, వివిధ దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు.

కూల్చివేతకు గురైన అక్రమ కట్టడాలు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఏర్పేడులో దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం

మంగళంలో మైక్ సెట్లను అందిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

ప్రజాశక్తి - ఓజిలి : మండలంలోని పలుచోట్ల ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. చర్చిలన్ని క్రైస్తవులతో కిటకిటలాడాయి. చర్చిలో పాస్టర్ రాజరత్నం, డాక్టర్ అంకయ్య దైవ సందేశాన్ని అందించారు.ఓజిలి సెయింట్ జాన్స్ లూథరన్ చర్చ్ వద్ద సోమవారం క్రీడా కార్యక్రమా లు నిర్వహించినట్లు తెలిపారు.

బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని జె సిలువ ప్రార్థన మందిరంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాంతి బాబు మిర్చి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏసుక్రీస్తు బోధనలు వివరించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ వెంకీ, కమిటీ మెంబర్లు జితేంద్ర, మురళి, మంగారావు, కృపాకర్ నాయుడు, కిషోర్ దివాకర్ పాల్గొన్నారు.

గూడూరు టౌన్:గూడూరు లోని సార్వత్రిక క్రైస్తవ ప్రార్ధన మందిరంలో పాస్టర్ డానియేల్ వులా రవి కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. సౌత్ఆంధ్ర లూథరన్ చర్చిలో పాస్టర్ ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో, అంబేద్కర్ నగర్ లోని హోసన్నా ప్రార్ధన మందిరంలో క్రిస్మస్ వేడుకలు ఘనం గా నిర్వహించారు. చిన్నారులు ఆలపించిన క్రీస్తు గీతా లు అందరిని అలరించాయి.

పుత్తూరు టౌన్ : స్థానిక ఎన్జీవో కాలనీలోని చర్చ్ ఆఫ్ క్రైస్ట్ పాస్టర్ సెల్వం, ఎన్టీఆర్ కాలనీలోని కింగ్ ఆఫ్ కింగ్ చర్చిలో పాస్టర్ జోన పాల్. అబ్రహం చర్చిలో పాస్టర్ ఆర్ముగం, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం. పుత్తూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జయప్రకాష్ పేద మహిళలకు సొంతంగా చీరలు, కేటి ప్రసాద్ రెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, కే విజయ్ కుమార్, కె జీవన్ బాబు, జోజి, ఐజాక్, మహిళలు యువకులు పాల్గొన్నారు. .

పుత్తూరులో దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

తిరుపతి (మంగళం): తిరుపతి నగర పరిధి కెబి లేఔట్ లోని షెకీనా చర్చిలో పాస్టర్ అరుల్ అరసు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 7 గంటల నుండి 12 గంటల వరకు రెండు ఆరాధనలు చేశారు. క్రిస్మస్ గీతాలు, బైబిల్ పఠనం, పిల్లల నృత్యాలు, నాటికల ద్వారా యేసు క్రీస్తు జనన దృశ్యాలను ప్రదర్శించారు. ఈ ఆరాధనల్లో వందలాదిమంది క్రైస్తవులు, క్రైస్తవేతరులు పాల్గొని శుభాకాంక్షలు తెలుపుతూ క్రిస్మస్ కేకులను కట్ చేసి పంచి పెట్టారన్నారు.

ఏర్పేడు : క్రిస్మస్ సందర్భంగా ఏర్పేడు మండలం లోని ఇసిఐ చర్చిలో నిర్వహించిన ప్రార్ధనలలో రష్ ఆసుపత్రి అధినేత, ఎంఎల్సి డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మహిళలకు చీరలు, పురుషులకు ఫాంట్, షర్టులు దాదాపు 100 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో వైసిపి మండల అధ్యక్షుడు కునాటి రమణ యాదవ్, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు, నలపాలెం శివయ్య, డాక్టర్ వెంకటాద్రి, చర్చ్ ఫాదర్, పాస్టర్ ఆల్బర్ట్ ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున క్రిస్టియన్ సోదరీ సోద రులు పాల్గొన్నారు.

తిరుపతి(మంగళం): క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళం పరిధిలోని ప్రార్థన మందిరాలకు చంద్రగిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి దాదాపు 20 చర్చిలకు 25వేల రూపాయలు విలువ చేసే మైక్ సెట్ లు, గోడ గడియారాలు, ప్రతి ప్రార్థన మందిరానికి 10 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మంగళం డివిజన్ వైసిపి అధ్యక్షులు ప్రళయ కావేరి నారాయణరెడ్డి, తిరుమల్ నగర్ పంచాయతీ బాధ్యులు గుండ్రాజు శివశంకర్ రాజు, రణధీర్ పురం పంచాయతీ బాధ్యులు పీఎం లక్ష్మీనారాయణ, సప్తగిరి కాలనీ పంచాయతీ బాధ్యులు అశోక్ కుమార్ రెడ్డి, ఉపసర్పంచి మల్లెమొగ్గల ఉమాపతి, వార్డు మెంబర్లు, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

దొరవారిసత్రం: మండలంలోని ఏకొల్లు దొరవారిసత్రం, కుప్పారెడ్డి పాలెం, రామారెడ్డి కండ్రిగ, నెలబల్లి, తదితర లూథరన్ చర్చిలలో వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. దొరవారిసత్రం చర్చిలో స్థానిక పాస్టర్ రవికుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులు డి జయంత్ కుమార్, బోధకులు విజయ్ కుమార్, ప్రతాప్ మైఖేల్ పాల్గొన్నారు.

తిరుపతి సిటీ: క్రిస్మస్ సందర్భంగా చర్చిల్లో వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తాటితోపన్న వేలాయుధం చర్చిలో ప్రార్ధన నిర్వహించి, పాస్టర్ వేలాయుధం చేతుల మీదుగా అన్నదానం, దుస్తులు పంపిణీ చేశారు. సింగాలగుంట సమీపంలోని సఖిల చర్చి వద్ద సీనియర్ పాస్టర్ అరుల్ అరుసు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి, పేదలకు అన్నదానం నిర్వహించారు. వెస్ట్ చర్చ్, జగన్మోహన చర్చ్, ఈస్ట్ చర్చి లతో పాటు నగరంలోని వివిధ చర్చలలో క్రిస్టియన్ సోదరీ సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి, అన్నదానాలు చేపట్టారు. చర్చలన్నీ విద్యుత్ దీపాల అలంకరణలతో సుందరంగా అలంకరించారు.

బాలాయపల్లి : మండ లంలో ని గొట్టికాడు గ్రామ ప్యారిష్ నిండలి గ్రామంలోని లూథరన్ చర్చిలో రవి పాస్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆటలతో పాటలతో నృత్యాలు చేస్తూ ఆలరించారు. అనంతరం క్రీస్తు జన్మ దినం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదంరులు పాల్గొన్నారు.

పీఎంఏవై ఇళ్లను పరిశీలిస్తున్న సెంట్రల్ మానిటరింగ్ సభ్యులు

పీఎంఏవై ఇళ్ల పరిశీలన

ప్రజాశక్తి -వెంకటగిరి: తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా నిర్మించిన ఇళ్లను సెంట్రల్ మానిట రింగ్ సభ్యులు బుధవారం పరిశీలిం చారు. కేంద్ర ప్రభుత్వం పీఎంఏవై ద్వారా నిర్మించిన ఇళ్లకు పీఎంఏవై బోర్డులను ఏర్పాటు చేస్తున్నారా? లేదా విజయవాడ విజిలెన్స్ డిఈ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం నిరుపేద ప్రజలకు ప్రభుత్వ గృహాలను ఏర్పాటు చేస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం నిబంధనలో పాటిస్తోందా? లేదా? అనే ఉద్దేశంతో పరిశీలించారు. ఈ పరిశీలనలో హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఈ ఈ మోహన్ రావు, డి జహీర్ ఖాన్ ఏఈ మురళి ఉన్నారు.

In the Court of the I Addl. District Judge : Nellore
A.S.No. 54 / 2022
Kethamreddy Jayanthi - Appellant
Vs
Thatiparthi Sujathamma
- Respondent

Notice to Respondent

Thatiparthi Sujathamma, W/o Late **Subba Reddy,** Residing at D.No.16-13-450, LIC Colony, Haranathapuram, Nellore City. Presently residing at D.No.37/199, Indira Nagar, Malavya Nagar, Gudur Town, Tirupathi District.

పై నెంబరున అప్పిలెంట్ తే21-04-2022దిన నెల్లూరు 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు ఓ.ఎస్.నెం.382/2014 అను దావాలో ఇచ్చిన తీర్పుమీద పై తెలిపిన కోర్టులో మీపై అప్పీలు దాఖలు చేసియున్నారు. సదరు అప్పీలులో మీకు నోటీసు నిమిత్తం **తే02-01-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వి.నరసింహారావు
జె.శివయ్య
అప్పిలెంట్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

In the Court of the I Addl. District Judge : Nellore
I.A.No. 388/2022
A.S.No. 54 / 2022
Kethamreddy Jayanthi
- Petitioner / Appellant
Vs
Thatiparthi Sujathamma
- Respondent / Respondent

Notice to Respondent / Respondent

Thatiparthi Sujathamma, W/o Late **Subba Reddy,** Residing at D.No.16-13-450, LIC Colony, Haranathapuram, Nellore City. Presently residing at D.No.37/199, Indira Nagar, Malavya Nagar, Gudur Town, Tirupathi District.

పై నెంబరున పిటిషనరు / అప్పిలెంట్ పై తెలిపిన కోర్టులో స్టే పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు స్టే పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే02-01-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వి.నరసింహారావు
జె.శివయ్య
పిటిషనరు/అప్పిలెంట్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

క్రైం న్యూస్

ట్రాక్టర్ బోల్తా పడి రైతు మృతి

ట్రాక్టరు కిందపడి మృతి చెందిన రైతు కృష్ణయ్య (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి -ఏర్పేడు : ట్రాక్టరులో వెళుతూ ప్రమాద వశాత్తు బోల్తా పడటంతో ఓ రైతు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. ఏర్పేడు మండలం గుడిమల్లం గ్రామానికి చెందిన రైతు కొమ్మిశెట్టి కృష్ణయ్య ట్రాక్టర్లో కుక్కల గుంట రోడ్డు నుంచి గుడిమల్లం వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి ట్రాక్టర్ బోల్తా పడింది. ట్రాక్టర్ కృష్ణయ్యపై పడింది. వైద్యం కోసం కృష్ణయ్యను రేణిగుంట అమర హాస్పిటల్‌లో చేర్చారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యు లు ధ్రువీకరించారు. మృత దేహానికి శ్రీకాళహస్తి ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం గుడిమల్లంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఏర్పేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

ఆత్మహత్యకు పాల్పడ్డ చెంగమ్మ

ప్రజాశక్తి - ఓజిలి : అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పెద్దపరియ గ్రామంలోని అరుంధతి వాడలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు..పారిచర్ల చెంగమ్మ (50) వివాహిత భర్త లేని సమయంలో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇరుగు పొరుగువారు చెంగమ్మ ఇంటి నుంచి బయటకు రాకపోవడంతో ఆమె ఇంటి దగ్గరికి వెళ్లి పరిశీలించగా ఆత్మహత్య చేసుకుని విగత జీవిగా ఉండడం గమనించి పోలీసులకు సమాచారం తెలిపారు. సమాచారం తెలుసుకున్న నాయుడుపేట రూరల్ సీఐ వైవి సోమయ్య, ఏఎస్ఐ రాధమ్మ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పారిచర్ల చెంగమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

In the Court of the Senior Civil Judge:: Gudur
I.P.No.27/2023

1.Mannuru Visva Teja, S/o. Subramanyam Reddy, 32 yrs, R/o Rosanuru Rajupalem village, Pellakuru Mandal, Tirupati Dist. ...Petitioner
Vs
1. Senthil S/o Not known R/o, Naidupeta town, Tirupati Dist.
2. Chennupati Padmaja W/o Not known. R/o Rajagoplapuram, Naidupeta town and Mandal,Tirupati Dist.
3.Sunandha, W/o Not known, Naidupeta town and Mandal,Tirupati Dist.
4. Chennupati Balaji S/o. Not known, Naidupeta town and Mandal, Tirupati Dist.
5. Chandra Sekhar Reddy, S/o Not known, R/0 KRP colony Sullurupeta town, Tirupati Dist.
6. Gandhi, S/o Not known, R/o. DOS colony Sullurupeta town, Tirupatl Dist.
7. G. Ramanaiah, S/o Not known, R/o Opp Vikram colleage Sullurupeta, and Mandal, Tirupati Dist.
8. Lokaiah, S/o Not known, R/o. Opp Govt Hospital Tallore shop Sullurupeta,and Mandal, Tirupati Dist.
9. Sangeetham Sudhkar, S/o Not known, R/o Sai Nagar Sullurupeta town, Tirupati Dist.
10.Vasanth, S/o Not known, R/o Opp Panduranga swamy temple Mini ATM Sullurupeta, and Mandal, Tirupati Dist.
11.Mijuru Rajkoti, S/o not known, R/o. Parameswar Nagar Sullurupeta, and Mandal, Tirupati Dist.
12. Karikatti Suresh, S/o Not known KKR Provisions Keerthi shopping complex, Sullurupeta, and Mandal, Tirupati Dist.
13. Sathyanandha Reddy, S/o Not known,R/o. Nellore.
14. Sai Finance, C/o. Sathish, R/o Opp Railway station Road , Sullurupeta, and Mandal, Tirupati Dist.
15. P. Ankul Rao S/o Not known, R/o Keerthi Enclave, Sullurupeta, and Mandal, Tirupati Dist.
16. B. Krishna Reddy, S/o Not known, R/o Balaji Medicals,Kota town and Mandal, Tirupati Dist.
17.Ch. Sampath, S/o Not known R/o Sri Hari Kota Guesthouse, Sri Hari Kota and Mandal, Tirupati Dist.
18. Ramesh Reddy, S/o Not known, R/o Kinnera Hotel, Sullurupeta town and Mandal,Tiupathi Dist.
19. Crest foods C/o Proprietor, R/o plot No 26-12-538, No. 26 III BV Nagar Revenue ward Nellore town and Dist.
20. Uma W/o Not known R/o Isakamitta, Sullurupeta, and Mandal, Tirupati Dist.
21. Anil S/o Not known R/o Near post office, Sullurupeta, and Mandal, Tirupati Dist.
22. Vijay, S/o Not known R/o Keerthl Enclave, Sullurupeta, and Mandal, Tirupati Dist.
23. Uma maheswar Reddy S/o Not known Rio Proprietor Royal sea food, Leelamahal circle Tirupatl town and Mandal, Tirupathi Dist.
24. Sudeep, S/o Not known R/o Guduru town and Mandal,Tirupatl Dist. ... Respondents

జనరల్ నోటీసు

పై నెంబరు పిటిషనరు తనని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో I.P. No.27/2023 ను దాఖలు చేసియున్నందున, సదరు I.P. పై ఎవ్వరికైనను ఆక్షేపణలు ఉన్న యెడల **తే.29-12-2023 దిన** ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినదిగా ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

వై.వెంకటేశ్వరరావు, జి.వీరాస్వామి
పిటిషనరు తరపు అడ్వకేట్స్, నాయుడుపేట

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: TIRUPATI
O.E.P. No. 34 OF 2018, O.S. No. 519 OF 2012
Matluru Krishna Reddy ...D.Hr.
Vs
Peram Raghava & others ....J.Drs.

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పై కనిన E.P లోని ఈ క్రింది షెడ్యూలు దాఖలు స్థిరాస్తిని 08-02-2024 తేదిన ఉదయం 10.30 గం॥ నుండి సాయంత్రం 5.00 గం॥ ల మధ్య వేలం జరుగును. కావున వేలం యందు పాల్గొనదలచిన వారు పై కనిన కోర్టు యందు ఉదయం 10.30 గం॥ హాజరై పాల్గొనవచ్చును. వేలం యందు పాల్గొనదలచిన వారు వేలం షరత్తులు వగైరాలను తెలుసుకొనుటకు సదరు కోర్టు యందు డిప్యూటి నజార్ గారి ద్వారా తెలుసుకోవచ్చును.
వాయిదా తేది. 08-02-2024

SCHEDULE

i) Chittoor District, Sri Balaji Registration District, Tirupati Sub - District, Tirupati Urban Mandal, Tirupati Town, Municipal 19 th ward, Govindarajapuram, S.No.119/2A and S.No.119/1 in which a house bearing D.No.19-6-18C, within the following boundaries and measurements:
East :- S.T.V. Nagar Road, West :- Property of S.Saira Bhanu sold to D1, North :- Road,
South :- House of Viswanadham Chetty,
In between measuring East-West on Northern side 32 7/12 ft. or 9.915 mtrs. East-West on Southern side 31 7/12 ft. on9.61 mtrs. North - South 24ft. or 7.32 mtrs. admeasuring 770 sq. ft. or 85 5/9 sq. yds. on vacant site. In it constructed RCC and ACC sheeted house with all fittings, fixtures, doors, door frames, electricity fittings and all others appurtenances to the said house.
Hearing Date: 08.02.2024
D. Hr. Value Rs. 10,00,000/-
Amin Value : Rs. 50,00,000/-

M. Vani, B.Sc., LLB.
P. Muralikrishna Reddy,
ADVOCATES , TIRUPATI.